RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 90 పేజీలు: 08 ఆదివారం14 సెప్టెంబర్ 2025



## జూబ్లీహిల్స్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల పనులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుంది. ప్రస్తుతం శంకుస్థాపన చేసుకున్న రోడ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి అని అధికారులకు సూచించాం అని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం అన్నారు. హిమాయత్ సాగర్, మంజీర ,నిజాం సాగర్ , గోదావరి ఫేజ్ 1,,కృష్ణ ఫేజ్ 1 ,2 జలాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో హైదరాబాద్ కి తాగునీటికి తీసుకురావడం జరిగింది అని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక చుక్క నీరు కూడా తాగునీటికి హైదరాబాద్ కి తేలేదు అని అన్నారు.



## గ్రూప్-1పై జడ్జితో విచారణ జరపాలి

ప్రజా గొంతుక డెస్క్ గ్రూప్-1పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. అక్రమార్కులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల ఉద్యోగాలు ఇచ్చి.. 2 లక్షల ఉద్యోగాలని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్.. జాబ్లెస్ క్యాలెండర్గా మారిందన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందంటూ మండిపడ్డారు.




## ఫోన్‌పేకు రూ.21 లక్షల జరిమానా

ప్రజా గొంతుక డెస్క్ నీయమాలను ఉల్లంఘించిన బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .. ఇప్పుడు ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పేకు భారీ జరిమానా విధించింది.ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్' కు సంబంధించిన కొన్ని నిబంధనలను పాటించనందుకు ఫోన్‌పే లిమిటెడ్‌కు 21 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది.లోక్ అదాలత్‌లలో 11.06 లక్షల కేసులు పరిష్కారమైనట్లు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి శనివారం వెల్లడించారు.



## పాలనలో వేగం పెంచుదాం

ప్రజా గొంతుక డెస్క్ గత ఐదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్నామని, ఇక పాలనలో వేగం పెంచాలని మంత్రులు, కార్యదర్శులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సోమ, మంగళవారాల్లో నిర్వహించనున్న కలెక్టర్ల సదస్సుకు సన్నాహంగా సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, కార్యదర్శులతో చంద్రబాబు సమావేశమయ్యారు

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



ప్రజా గొంతుక డెస్క్ గద్వాలలో జరిగిన "గద్వాల గర్జన" సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు.రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. కాంగ్రెస్లోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. "ప్రజల విశ్వాసాన్ని, ఆశల్ని తుంగలో తొక్కి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మార్చిన ఎమ్మెల్యేలపై ప్రజల కోర్టు తీర్పు తప్పదు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఏ పార్టీకి చెందారో చెప్పలేని దుస్థితిలో ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు."పదిమంది ఎమ్మెల్యేలు తమ స్వార్థం కోసం పార్టీ మారారు. వారి లక్ష్యం ప్రజాసేవ కాదు, ఆస్తుల పెంపుదలే. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశాన్ని సుప్రీంకోర్టు కూడా సీరియస్గా తీసుకుంటోంది. ఉపఎన్నికలు తప్పవు. ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం14
సెప్టెంబర్ 2025



## ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్

# ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13 ( ప్రజా గొంతుక ) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "హైందవ నిమంత్రణ్" లో ఏర్పాటుచేసిన "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని, ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే

# చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 13)రామయంపేట మండల కేంద్రంలో శనివారం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చిత్రపటానికి చిరు వ్యాపారులు ,రైతులు ,కూరగాయల వ్యాపారులు పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మున్సిపాలిటీ పరిధిలో తై బజార్ వసూలు నిలిపివేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తమ ఆర్థిక ఇబ్బందులు తొలగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ తన చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.



## ఉమామహేశ్వర స్వామి

# దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రంగాపురం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శనివారం అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంలో పూర్ణకుంభ స్వాగతం, గణపతి పూజ, అమ్మవారి పూజ, అభిషేకం, కుంకుమార్చన వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించగా, వేదపండితుల ఆశీర్వాదాలు లభించాయి. తదుపరి కార్యక్రమంలో, కీర్తిశేషులు శ్రీ తిప్పర్తి రుక్మారెడ్డి, వారి ధర్మపత్నీ శ్రీమతి తిప్పర్తి పద్మమ్మ జ్ఞాపకార్థం ఆలయంలో గది నిర్మాణం కోసం వారి కుమారుడు,ఉప్పునుంతల మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి (గట్టుకాడిపల్లి గ్రామం, ఉప్పునుంతల మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా) తరపున రూ. 5,00,000/- విరాళాన్ని ఆలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరం మాధవరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ రావు, ఆలయ పాలకమండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా వారి ఆలయానికి

# 51,116/- విరాళం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సాయిబాబా వారి స్వర్ణ సింహాసనమునకు 50 వేల రూపాయలు భద్రాచలం లో ఉంటున్న యాటకాని సత్యవతి బాబా వారికి చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనమునకు బంగారు పూతతో విరాళంను ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందించారు. అనంతరంఅర్చకులు గోత్రనామాలతో అర్చన జరిపి ఆశీర్వచనం చేశారు. కోశాధికారి దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు

# సన్మానం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్,బాలకృష్ణ గౌడ్ సంతోషి,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందుకు ఇప్పాయిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ముందు ముందు మండల స్థాయి నుండి జిల్లాస్థాయి తదుపరి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మన గ్రామం నుంచి మీరు ముందుకు పోవాలని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇప్పాయిపల్లి గౌడ సంఘ సభ్యులు,వివిధ పార్టీ రాజకీయ నాయకులు,యువజన సంఘాల సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బన్నీ కుటుంబానికి 50 కిలోల

# బియ్యం అందజేత



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:13:: మద్దూరు న్యూస్::వినాయకుని నిమర్జనం చేయవలసిన నేపథ్యంలో ఇటీవలే శనివారం6 నాడు, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామం, ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి సమక్షంలో నిర్వహించిన వినాయకుని నిమర్జన ఊరేగింపు కోసం ఏర్పాటు చేసినటువంటి ట్రాక్టర్ ను, గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న సంపు వద్ద నీటితో శుభ్రపరుస్తున్న క్రమాన, ఆ యొక్క ట్రాక్టర్ ట్రాలీ పైకి లేపడంతో, 12 ఫీట్ల ఎత్తులో ఉన్నటువంటి 11 కెవి విద్యుత్ తీగలు, ట్రాలీలో ఉన్నటువంటి ఏలూరి సాయిరాంకు తగలడంతో, విద్యుత్ షాక్ కు గురై ప్రమాదవశాత్తు అతను మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం మృతుని తల్లిని పరామర్శించి, తన వంతు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాయిరాం చిన్నతనంలోనే తండ్రి మాజీ ఉపసర్పంచ్ ఏలూరి నరసయ్య మృతి చెందారని, చిన్నప్పటి నుండి చదువుకుంటూ, వ్యవసాయ పనులు చేస్తూ, తన తల్లి బాలవ్వకు అన్ని విధాలుగా సేవలు చేస్తూ జీవనం సాగించాడని, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరితో అంకితభావంతో కలిసి మెలిసి మన మధ్యలో ఉన్నటువంటి వ్యక్తి సాయిరాం మృతి చెందడం చాలా బాధాకరమని, మృతుడి తల్లికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎల్లవేళలా ఎటువంటి సమస్య ఉన్నప్పటికీ ఆపదలో అండగా నేనున్నానంటూ ఇట్టబోయిన కనకచంద్రం వారికి భరోసానిచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాముల వెంకటేష్, బండి గణేష్, ఏలూరి ఈశ్వర్, ఏలూరి బాలకృష్ణ, ఏలూరి వినయ్, మరియు స్వామి తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్ లతో సత్వర న్యాయం.




ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ నూక రాందాసు రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన 450 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పడాల శ్రీరాములు, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మల్యాల కరుణాకర్, స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు అండ షీ టీమ్స్

## వారి.రక్షణ.మా ప్రధాన లక్ష్యం మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం డీసీపీ కార్యాలయంలో డిసిపి ఎగ్గడి భాస్కర్ మంచిర్యాల జోన్ పరిధిలో షి టీమ్స్ మహిళా పోలీస్ స్టేషన్ భరోసా సెంటర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసినారు జోన్ పరిదిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 మంది పోకిరీలను పట్టుకున్న షీ టీమ్స్ కి అందిన ఫిర్యాదులలో మంచిర్యాల జోన్ షి టీం కి మొత్తం అందిన ఫిర్యాదులు -114 వాటిలో క్రిమినల్ కేసులు-18, కేసులు-07 89 కౌన్సెలింగ్ వార్నింగ్ ఇవ్వడం జరిగింది.బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుందని ప్రజలకు సూచించారుజిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని స్కూళ్లు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మహిళా యువతలో ఉండే హాస్టల్స్ ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి.భరోస కేంద్రాలలో బాధిత మహిళ బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలి. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి.పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయకూడదు. దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారు. పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోంది. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరం.ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా.. లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉంది.చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉంది.ఇది డార్క్, డీప్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుంది.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే రామగుండం షి టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా మంచిర్యాల షి టీం 8712659385 నెంబర్ లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై ఉషారాణి , హైమా, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శశి వర్ధన్,కోశాధికారి హరీష్,జిల్లా నాయకులు బీట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్,రాజేష్,వినోద్,చింటు,శ్రీనివాస్, సాయి,అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న రాజోలి భాస్కర్...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రానికి చెందిన భాస్కర్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను..జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కుంకల గ్రామానికి చెందిన భీమన్న మాదిగ దండోరా జాతీయ నాయకుడు మరియు జర్నలిస్టు ఆంజనేయులు ఉన్నారు.

# టీ.జే.ఏం.యు.చర్ల మండల అధ్యక్షుడి చేతుల మీదుగా రాముకి చిరు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉపాధ్యాయదినోత్సవంలో భాగంగ రాష్ట్రప్రభుత్వం ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్య ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాజేడుప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పనిచేస్తున్న యు ఎస్ ఆర్ఎం సత్యనారాయణ ఉత్తమ అధ్యాప కుడిగ కార్మికశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి వారు మరియు ఉపాధి కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఐఏఎస్ వారి చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్ లో అవార్డు అందుకోవడం జరిగింది. ఈఅవార్డు తనకు జన్మనిచ్చి, చదువు నేర్పించిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులు అందరికీ అంకితం ఇస్తున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాము కు టీ.జే.ఏం.యు.చర్ల మండల అధ్యక్షుడు శాలువా కప్పి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులానికి మా కులవృత్తికి అవార్డు మాకు ఎంతో గర్వకారణమని చర్ల మండల నాయి బ్రాహ్మణ జిల్లా కార్యవర్గ సభ్యులు.టీ.జే.ఏం.యు.చర్ల మండల అధ్యక్షుడు తోటపల్లి రమణఅన్నారు. మరియు రాము కు అభినందనలు తెలియజేశారు.

## తిమ్మప్ప స్వామి దేవాలయంను సందర్శించిన సీఐ

# టంగుటూరి శ్రీను,ఎస్సై నందికర్



మల్దకల్ మండల్ సెప్టెంబర్ 13(ప్రజా గొంతుక)ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శ్రీను మల్దకల్ ఎస్సై నందికర్ దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు శేషంపల్లికి చెందిన రాముడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు అర్చకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా చింతిరాల అరుణ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం. హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను అన్ని జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ లు మరియు నియోజకవర్గ అధ్యక్షులు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా నూతన జిల్లా కోఆర్డినేటర్ గా నియమించబడిన చింతిరాల అరుణ్ రాజ్ కు నియామక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జైష్వాల్ మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న

# మేఘ కంపెనీ సీఈవో



మల్దకల్ మండల్ సెప్టెంబర్13(ప్రజా గొంతుక)ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం భారత్ మాల(సిక్స్ లైన్ రోడ్డు) నిర్మాణ సంస్థ మేఘ కంపెనీ సీఈవో బ్రహ్మయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి రూ .25,116 విరాళాన్ని అందజేశారు. అనంతరం పట్వారి అరవిందరావు అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానం చేశారు.

## కొత్తపల్లి గురు ప్రసాద్ మేరీ పదవీ విరమణ

# కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన గురు ప్రసాద్ మేరీ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు దోమందుల శామ్యూల్ తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొర్లపాటి శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్( గ్రామీణ వైద్యులు) కుంపటి శ్రీనివాసరావు టిఆర్ఎస్ నాయకులు కొర్లపాటి వెంకటేశ్వరరావు తదితరులు.

# దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి... దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# ఫర్టిలైజర్ షాపుకు కన్నం వేసి నగదు దొంగిలించిన దుండగులు

పోలీసులకు పిర్యాదు చేసిన షాపు యజమాని..ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 13//హత్నూర మండలంలోని గోవిందరాజ్ పల్లి చౌరస్తావద్ద ఉన్న భవాని ఫర్టిలైజర్ షాపులో గుర్తుతెలియని దుండగులు దూరి సుమారు 25 వేల రూపాయలు నగదును దొంగిలించిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.భవాని ఫర్టిలైజర్ యజమాని పంబాల కృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.హత్నూర మండల పరిధిలోని గోవిందరాజ్ పల్లి చౌరస్తా వద్ద రేకుల షెడ్డుతో తన ఫర్టిలైజర్ షాపుని నిర్మించుకున్నాడు.రోజు మాదిరిగానే రాత్రి 8 గంటలకు షాపును మూసివేసి ఇంటికి వెళ్లిపోయానని మరుసటి రోజు ఉదయాన్నే 9 గంటల సమయంలో ఫర్టిలైజర్ షాపును తెరిచి చూడగా షాపు వెనుక భాగంలోని రేకును కట్ చేసి ఉందన్నారు.శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు షాపులోకి దూరి కౌంటర్ లో ఉన్న సుమారు 25 వేల రూపాయలను దొంగలించారని ఆయన తెలిపారు.దీనితో హత్నూర పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేసి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.



# అంతర్జాతీయ రేటింగ్ చదరంగం క్రీడాకారునికి సన్మానం .



ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు గత నెల విజయవాడలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్లో రేటింగ్ సాధించిన ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి విశృత్ రామ్ ను శనివారం హైకోర్టు అడ్వకేట్ బుర్ర వీర స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంఈఓ లచ్చయ్య చేతుల మీదుగా సన్మానం, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే అంతర్జాతీయ రేటింగ్ సాధించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి గ్రాండ్ మాస్టర్ కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్ కొమురవెల్లి వేణుగోపాల్ తాటిపల్లి సతీష్ బాబు పురుషోత్తం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం14 సెప్టెంబర్ 2025

# దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

కెఎల్ఆర్ ను కలిసిన దాసర్లపల్లి కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమం: కిచ్చెన్న (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి... దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.



# సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, మండల కన్వీనర్ ఉషన అన్వేష్ ల ఆధ్వర్యంలో శనివారం రోజున సుల్తానాబాద్ మండలలో కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు..ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగిందని తెలియజేశారు. ఈనెల 17న ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు, 18న ప్రతి బూత్ లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం, 2న గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కర్ర సంజీవ్ రెడ్డి, కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కదారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, రఘుపతి రావు, చాతరాజు రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్,సేవ పక్షం కో కన్వీనర్లు సంతోష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నాయకులు మల్కా భాగ్యలక్ష్మి పెర్క రమేష్ ఎగురం రామస్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్, పాసిడ్ల రాజు, శేఖర్ మాస్టర్, శశి వర్ధన్ గౌడ్, నల్లవేల్లి శంకర్,వేణు, లక్ష్మణ్ ఆకుల తదితరులు పాల్గొన్నారు..





# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్

ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాలుగు మండలాల 110 మంది మీడియా మిత్రులకు ఉచిత వైద్య సేవలు ప్రజా గొంతుక.కల్వకుర్తి నియోజకవర్గంలోని పరిధిలోని ఆమనగల్, తలకొండపల్లి, మాడుగుల, కడ్తల్ మండలాల జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ క్యాంప్ ద్వారా నాలుగు మండలాల 110 మంది మీడియా మిత్రులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్ష, క్రియాటినిన్, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, %ఎపాూ1ఎ% మొదలైన దయాగ్నొస్టిక్ టెస్టులు ఉచితంగా అందించబడ్డాయి. అలాగే, ఆరోగ్య సమస్యలపై నిపుణుల సలహాలు, సూచనలు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయబడింది.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "జర్నలిస్టులు సమాజానికి మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారు. వారి కృషి వల్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం తగ్గుతుంది. వారిని, వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఈ క్యాంప్ ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. 14 తారీఖు కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఈ క్యాంప్ జరుగుతుంది. అందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలి" అన్నారు.రిపోర్టర్స్ మాట్లాడుతూ "మా వృత్తి కారణంగా తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేము. మా కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశం కల్పించడం సంతోషకరం. ఇలాంటి ఉచిత క్యాంప్ మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.క్యాంప్‌లో వివిధ మండలాల జర్నలిస్టులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేంద్ర గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కిర యాదయ్య కుటుంబానికి... 5 లక్షల ఆర్థిక సహాయం

మహేశ్వరం మండలంలో బిజెపి పార్టీకీ 30 సంవత్సరాలుగా సేవలందించిన యాదయ్య మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ అందేలా. శ్రీరాములు యాదవ్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం దశదిన కర్మ కార్యక్రమంలో... పాల్గొని 5 లక్షల ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కిర యాదయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బిజెపి పార్టీకి తీరని లోటు అంటూ... పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేస్తూ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేష్ ఆధ్వర్యంలో.. పార్టీలో ఉన్నటువంటి నాయకులకు యాదన్న మరణం పార్టీకి తీరని లోటు మండల నాయకులతో పాటు గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో.. ప్రతి ఒక్కరితో మాట్లాడి.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. 5 లక్షల రూపాయల్ని సహాయంగా కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బసవ పాపాయిగౌడ్ జిల్లా మాజీఅధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్రనాయకులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు టి. యాదేశ్ జిల్లా కార్యదర్శి ఆయిలా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ న్యాయవాది అశోక్ తుమ్మలూరు మాజీ ఎంపిటిసి మద్ది రాంరెడ్డి మరియు రామచంద్ర రెడ్డి మండల మాజీ సర్పంచులు. శ్రీరాములు యాదవ్, బి. శంకర్, కాసుల సురేష్, శ్రీనివాస్, మరియు బీజేవైఎం నాయకులు బి.రఘుగౌడ్ ఆకుల ప్రకాష్ ఎం శివకుమార్ ఎర్ర పాండు మరియు తదితరులు పాల్గొన్నారు





# ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్ డి పొందిన జావిద్ ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: మిర్యాలగూడ సెప్టెంబర్ :13 వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం- సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్ డి పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్ డి పట్టా అందుకున్న సందర్భంగా మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మస్జిద్ సరాయే మీరాలంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహీద్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణంలోనే ముస్లిం యువకుడు ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసీస్ సమర్పించి తొలి సారి డాక్టర్ ఆఫ్ ఫిలోసోఫీ (పి.హెచ్.డి) పట్టా పొందడం అభినందనీయమని అన్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు. రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు జహాంగిర్ అలీ, ఎంఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయిూద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.





# పెంట్యాల పుల్లయ్య అనే నేను

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పెంట్యాల పుల్లయ్య అనే నేను గత 25 సంవత్సరాల నుండి తెలుగుదేశం బిఆర్ఎస్ పార్టీలకు మండల అధ్యక్షులుగా పని చేసినాను, ఇంతవరకు ఎవరు కూడా ఈ చింతకాని మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేయలేదు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఈ నియోజకవర్గాన్ని మరియు చింతకాని మండలానికి వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకొొచ్చి అభివృద్ధి చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్ల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విద్య, వైద్యం సదుపాయాలను సామాన్యులకు అందుబాటులోకి తేవడం నాకు ఎంతగానో నచ్చింది.అందువలన భట్టి గారితో కలిసి మండల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి ఆయనను కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిశ్చయించుకున్నాను.ఈరోజు నేను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పదవికి మరియు పార్టీ సభ్యత్వమునకు రాజీనామా చేస్తున్నాను ఇప్పటివరకు నాకు సహకరించిన చింతకాని మండల ప్రజలకు మరియు బిఆర్ఎస్ టిడిపి కార్యకర్తలకు ధన్యవాదములు. మీ పెంట్యాల పుల్లయ్య.



# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల, మరియు కస్తూర్బాచ్ స్కూల్ నందు "యువ వికాస్" కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా సభ్యులు ఎర్రమంద శ్రీనివాస్ మరియు పూర్ణ శశికాంత్ మోటివేషనల్ మరియు డ్రగ్స్, అధికంగా మొబైల్ వాడకంపై అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ భార్గవ్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల పేరును, ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెట్టి దేశ అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు.లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల అభ్యుదయ మానస పుత్రిక కార్యక్రమం,మరియు యువ వికాస్, కార్యక్రమంలో భాగంగా మోటివేషన్ స్పీకర్ ఎర్రమద శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, లక్ష్యసాధనపై ప్రేరణత్మక ఉపన్యాసాలు అందించడంతోపాటు, వారితో ప్రత్యేకంగా ఇంట్రడక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృతి చేశారు. మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ, సమయం, విలువ, కష్టపడి చదివి అలవాటు, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం, టీం వర్క్ ప్రాధాన్యత గురించి విద్యార్థులు ప్రేరేపించారు. నేటి యువతలోని శక్తి సద్వినియోగం అవ్వాలి అని అన్నారు. ప్రతి విద్యార్థి లీడర్షిప్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ వినియోగం, సర్వీస్ మైండ్ సెట్ వంటి అంశాలపై విద్యార్థులను దృఢంగా ముందుకు నడిపేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాషా, కోశాధికారి సిల్వేరు మంగయ్య, ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, జిల్లా సభ్యులు గోశిక కరుణాకర్, కటకం ప్రశాంత్, దాచేపల్లి శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ చారి, సంపూర్ణ చారి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.




# అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి.. అనిత హరినాథ్ రెడ్డి

గట్టుపల్లి లో కెసిఆర్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయండి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి లో.. కెసిఆర్ రిసార్ట్ లో డాక్టర్ తీగల అనిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను అంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, తో పాటు.. గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# షి టీమ్ ఆధ్వర్యంలో త్రినిటి స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వివిఆర్ ఫంక్షన్ హాల్ లో షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకువిద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ మాట్లాడుతూ బాలికలకు రక్షణగా షీ టీం పని చేస్తుందని అలాగే బాలికలు మీకు ఎవరైనా ర్యాగింగ్ మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా తెలిపారు అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉన్నా ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలి మీ తల్లిదండ్రుల వలన సమస్య పరిష్కారం కాకుంటే స్కూల్ టీచర్ కు తెలియజేయాలి అలాంటి సమయాలలో కూడా సమస్యకు పరిష్కారం కాకుంటే షీ టీంకు తెలియాలని తెలిపారు షీ టీము ఎల్లప్పుడూ బాలికలకు మరియు మహిళల కు రక్షణ కవచంగా ఉంటుందని అన్నారు బాలికలకు సమాజంలో ఉండే సమస్యలపై అవగాహన తెలియజేశారు అలాగే బాలికలు ధైర్యంగా సమాజంలో మెలగాలని మరియు అలాగే విద్యార్థులలో సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని మరియు తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని వివరించారు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మాట్లాడుతూ బాలికలు చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సు లాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదిగి తమ తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంపొందించాలని అలాగే సమాజంలో ఉన్నత పౌరులుగా సమాజానికి సేవ తోడ్పాటు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్ మరియు ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు ఉపాధ్యాయులు శివరాణిశివాని శ్రీదేవి అవనిజ అలివేలు సౌజన్య సంధ్యారాణి ఇందు శ్రీ. నోవా శ్రీ వెంకటేష్ నరేష్ బిందు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

గొరిగే సోములు జిల్లా అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సెప్టెంబర్ 19న చౌటుప్పల్ లో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి అంటూ శనివారం రోజున స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోములు మాట్లాడుతూ. అందమైన భవనాలు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న మన భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రిషన్, భవన నిర్మాణానికి పూర్తి కావడానికి పనిచేసే కార్మికులందరూ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా మాట్లాడుతూ. నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారిలో అత్యధిక కార్మికులే అనేక కష్టాలు అనుభవిస్తున్న తరుణంలో సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 భావన నిర్మాణ కార్మిక చట్టం వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కోడ్ ను రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణముని రాములు, కలకుంట్ల శివ, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బండారు నరసింహ, తూర్పునూరు మల్లేష్, స్వామి, ఉస్కాకుల శ్రీను, అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లను సన్మానించిన వైస్ ఎంపీపీ వీరస్వామి గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్/ ఎలిగేడు మండలంలో నూతనంగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులకు శనివారం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీర స్వామి గౌడ్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోటోగ్రాఫర్ల సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. మండల పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు తన వంతు సహాయ



సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారి కొంక శ్రీనివాస్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు కట్ల మల్లేశం, కట్ల తిరుపతి లను శాలువాలు కప్పి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశేఖర్, గణేష్, రాజు, శ్రీధర్, పవన్ ,శివ, తిరుపతి, విజయకుమార్, సాగర్, వెంకటేష్, కొమురయ్య, లింగమూర్తి ,మహేష్ ,సతీష్, రమేష్, శ్రావణ్ , రాము, వంశీ, సురేష్, శ్రీను, రాజేష్, ప్రశాంత్ ,నవీన్, నరేష్, రామకృష్ణ, దిలీప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం.



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం రైతులను ఒప్పించకుండా భూములను బలవంతంగా లాక్కుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నేడు చౌటుప్పల్ లోని ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్ హాల్ లక్కారం లో జరిగిన బాధిత రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ ఆర్ ఆర్ రింగు రోడ్డుకు అన్ని ప్రాంతాల్లో సమాన దూరంలో ఏర్పాటు చేయాల్సిన త్రిబుల్ ఆర్ ను ఒక్కో ప్రాంతంలో ఒక్కో తిరుగా అలైన్మెంట్ చేయడం ఏంటని, చౌటుప్పల్ పరిసర ప్రాంతానికి ఉత్తర దక్షిణ భాగంలో 28 కిలోమీటర్ల దూరం తగ్గించి అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని, బడా పారిశ్రామిక కంపెనీల మేలు కోసం అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని మిగతా ప్రాంతాల్లో 40, 50 కిలోమీటర్ల తీసుకొని చౌటుప్పల్ లో 28 కిలోమీటర్లు మాత్రమే తీసుకోవడంలో ఆంతర్యం ఏంటని, దివిస్ కంపెనీ ని కాపాడడం కోసమే అలైన్మెంట్ మార్పులు చేశారని అన్నారు. పేద రైతులు తాము తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు కోల్పోయే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దల భూములు కాపాడడం కోసం పేదల భూములు కోల్పోయేలా మోసపూరితంగా వ్యవహరిస్తే సహించబోమని అలైన్మెంట్ క్రాసింగ్ పై పునరాలోచన చేయాలని భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయని యెడల తమ పార్టీ రైతులందరిని కలుపుకొని ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసినప్పుడు భూసేకరణ అనేది రైతులకు నష్టం జరగకుండా ఉండాలని, దివిస్ కంపెనీ మేలు కోసం పేదలను ఇబ్బందులు గురి చేయవద్దని. భూములు కోల్పోతున్నటువంటి రైతులకు భూమికి భూమి ఇవ్వాలని భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువనుచెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు చింతల దామోదర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి,బూరుగు కృష్ణారెడ్డి, బచ్చనగొని గాలయ్య, కురుమిద్ద శ్రీనివాస్, దోనూరి నర్సిరెడ్డి, నడికుడి అంజయ్య, పగిళ్ల మోహన్ రెడ్డి,బోరెం ప్రకాశ్ రెడ్డి, సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, పల్లె పుష్ప రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మునగల రమణారెడ్డి, గాజుల భగత్,కొండూరు వెంకటేష్ ఉడుత రామలింగం, పల్లె మధు, మల్లేష్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ దసరా పండుగ గురించి ప్రముఖుల సమావేశం,

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు సెప్టెంబర్ 13,పటాన్చెరులో సెప్టెంబర్ 29న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగ పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం.ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య పండుగలు జరుపుకుందాం బిఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్,శనివారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 29వ తేదీ సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహణ చేసి, అనంతరం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అదే రోజు రాత్రి 7 గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ , మాజీ జడ్పీటీసీలు జైపాల్ , మాణిక్యం , మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్ , సపానదేవ్ , నరసింహ చారి , నర్రా బిక్షపతి , ప్రకాష్ రావు , పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




# గ్రీన్ గ్రోవ్ స్కుల్ లో గ్రాండ్ పేరెంట్స్ డే మరియు జాతీయ హిందీ దివస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు సెప్టెంబర్ మాసంలో నిర్వహించే గ్రాండ్ పేరెంట్స్ డే ( తాతయ్య, నాన్నమ్మ, అమ్మమ్మల) వేడుక సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు, తాతయ్యల వేషధారణలో, అమ్మమ్మ, నానమ్మ మరియు అత్తా కోడలుగా విచ్చేసి అందర్నీ అలరించారు, నేటి సమాజంలో ఇంటిలోని వృద్ధుల యోగక్షేమాలను పట్టించుకునే వారే కరువై వృద్ధాశ్రమాలకే పరిమితం చేస్తున్నారు. అటువంటి ఈ తరుణంలో ఇంటిలోని వృద్ధులకు కావలసినది తీయని పలకరింపు అని విద్యార్థులు నాటక రూపంలో ప్రదర్శించారు, మనుమండ్ల, మనమరాలు ఆప్యాయతను వారు కోరుకుంటారని చిన్నారులకు కథలు చెప్పి మంచి పద్ధతులు నేర్పుతారని అసలు కన్నా వడ్డీ ముద్దు అన్నట్లు వృద్ధులు ఉంటారని అలాంటి వృద్ధులను గౌరవించి, ప్రేమగా ఆప్యాయతగా మెలగాలని విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కలగాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల చైర్పర్సన్ బండి వీణ కుమార్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా సెప్టెంబర్ 14 రోజున నిర్వహించే జాతీయ హిందీ దివాస్ ను జరుపుకున్నారు, ఈ సందర్భంగా హిందీ భాష ఔన్నత్యాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులు ఉపన్యసించారు, హిందీ భాషో పాధ్యాయులు, ఆరిఫ్ కి, జ్యోతి కి అభినందనలు తెలియజేశారు, పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి జాతీయ హిందీ దివస్ మరియు గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ కు 100 పడక లు మంజూరు చేయించండి.

కామ్రేడ్ రెబ్బాస్ రాములు ఉద్యమకారులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ రామన్నపేట ప్రభుత్వ దావఖానాకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న గత 75 సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలకు ప్రతినిత్యం ప్రజలకు ప్రాణ త్యాగం చేసిన దావకానకు ఒక పెద్ద దావకాన కావాలని ఈ ప్రాంత ప్రజలు అనేకసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరెత్తని విధంగా కాలం గడిచిపోతుందని కామ్రేడ్ రెబ్బస్ రాములు ఒక ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చాడు, ఈ ప్రాంత ప్రజల బాగోగుల కోసం పది పడకల నుండి యాభై పడకల వరకు పొడిగించిన కానీ అదే స్థితిలో ఉన్న పాత బిల్డింగు లో వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు, ఈ బిల్డింగులో మరుగుదొడ్లు లేక అటు వైద్య సిబ్బంది గాని ఇక్కడ పేషెంట్ గాని అనేక ఇబ్బందులు పడుతున్నారు రోజు ఐదు ఆరు వందల మంది కి కొద్దిమంది డాక్టర్లతో సేవలందిస్తున్నారు అన్ని విభాగాల డాక్టర్లు లేక అత్యవసర పరిస్థితులలో అటు హైదరాబాద్ గాని ఇటు నల్లగొండ గాని పో వాల్సిన పరిస్థితి ఏర్పడినది, రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా రద్దు అయిన దగ్గర నుండి ఇప్పటివరకు ఈ మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ సంస్థలు ఇతర మండలాలకు తరలించడం జరిగినది, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాల పరిధిలో ఇక్కడ ప్రాతినిధ్యం వ హిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీరశంగారి దృష్టికి,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి కూడా వారి పదవి కాలంలో ఇక్కడ ప్రజలు మొరపెట్టుకోగా టిఆర్ఎస్ కాలంలో ఆరోగ్య శాఖగా పనిచేసిన లక్ష్మారెడ్డి హరీష్ రావు దృష్టికి ఇప్పుడు ప్రభుత్వంలో దామోదర్ రాజనర్సింహ దగ్గర స్థానిక ఎమ్మెల్యేలు పోయి వారి దృష్టికి తీసుకువెళ్లినా ఎక్కడ ఫలితం లేకపోయినది. తెలంగాణలో గాని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గాని 20 పడకల హాస్పిటల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయతో 100 పడకలుగా మంజూరై నూతన బిల్డింగులుగా ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి, ఈ మండలం గానీ, ప్రాంతంగాని ఏమి పాపం చేసిందో తెలియక పోతుంది మండలం నుండి గ్రామాలకు వెళ్లాలన్న,వేరే ప్రాంతానికి వెళ్లాలన్నా రోడ్డు సౌకర్యం లేక బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారు, ఇప్పటికైనా స్థానిక ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వీరేశం వంద పడకలుగా కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వం సమన్వయంతో సీఎం దగ్గర కూర్చుని వంద పడకలు మరియు 40 కోట్లు మంజూరు చేయించాలని మండల ఉద్యమకారుల ఫోరం మరియు ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వంద పడకల దవఖానా మంజూరు అయితే స్థానిక ఎంపీ ఎమ్మెల్యే ను ఎప్పటికీ ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేరు లేదా ఈ మూడు నెలల్లో మంజూరు చేయించకుంటే మండల ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రజలను పార్టీల ప్రజా సంఘాలను సమన్వయంతో కదిలించి 6000 మందితో స్థానిక ఎంపీ ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసు లను ముట్టడించి ఒక్కరోజు నిరసన దీక్ష చేస్తామని కామ్రేడ్ రెబ్బాస్ రాములు ఒక ప్రకటనలో హెచ్చరించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం14 సెప్టెంబర్ 2025



# భారత రాజ్యాంగం నిజమైన మార్గదర్శి,మూలాధారం. హెచ్ ఆర్ మోహన్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్,ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా రాధాకృష్ణన్ చేసిన జాతీయవాదం పేరిటి వ్యాఖ్యలు దేశానికి భద్రతా సంకేతాలు ఇవ్వకుండా, విభజనాత్మక భావనను పెంచేలా ఉన్నాయి. ఆయన స్టేట్మెంట్ దేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నంగా ప్రజల దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగాటి పి సి సి ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ ఈ దేశంలో కేవలం 2-3% మనువాద శక్తులు మనస్ఫూర్తి, మనువాదం, మనుధర్మశాస్త్రాన్ని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఈ దేశంలో ఉన్న 98% ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీలు రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతను మోస్తున్నారు. రాజ్యాంగమే మనకు నిజమైన మార్గదర్శి, ప్రజాస్వామ్యానికి మూలాధారం.మరోవైపు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాటలు, ఆచరణలు ప్రజాస్వామ్యానికి నిజమైన మార్గదర్శకం. రాజ్యాంగాన్ని చేత పట్టుకొని ప్రజల్లోకి వెళ్ళడం, రాజ్యాంగ స్ఫూర్తిని నాటడం ఆయన చేసిన మహోన్నత కృషి. ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ చూపిన నైతిక ధైర్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.జస్టిస్ సుదర్శన్ రెడ్డి చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత. ఆయన చేసిన నిబద్ధత, పోరాటం దేశానికి నిజమైన నైతిక విజయం. బాబాసాహెబ్ ఇచ్చిన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని విలువలతో కూడిన గొప్ప రాజ్యాంగ సూత్రాలను కాపాడాలని ఆయన చేసిన కృషి మనందరికీ స్ఫూర్తిఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున, దళిత బహుజన తరఫున జస్టిస్ సుదర్శన్ రెడ్డికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ ఆయన రాజ్యాంగ పరిరక్షణకు చేసిన కృషికి హాట్సాఫ్ చెబుతున్నాము అన్నారు



# న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ శనివారం సీఎం రేవంత్ రెడ్డికి తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు విషయంలో పోలీసుల నిర్లక్ష్యం, తనపై వస్తున్న బెదిరింపులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.లింగేశ్వర్ వివరాల ప్రకారం, తాను జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పట్టించుకోలేదని, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన తరువాత కలెక్టర్ ఆదేశాల ప్రకారం పంపిన లేఖను కూడా పట్టించుకోలేదని తెలిపారు.తనను పోలీస్ స్టేషన్‌కు రావద్దని హెచ్చరించారని తెలిపారు. తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రాణ రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.బాధితుడు అందించిన ఆధారాలను పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

# ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవాలు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు సెప్టెంబర్ 13,పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనేరూపుదిద్దుకుంటుంది. అలాంటి ఉపాధ్యాయులను 25 ఏళ్లుగా గౌరవిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు అభినందనలు అని






ప్రశంసించారుఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నవ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు. విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజ మార్పులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వ%-%ప్రైవేటు తేడా లేకుండా ఉపాధ్యాయులను గౌరవించడం గర్వకారణం అన్నారు.ఎంపీ రఘునందన్ రావు టెక్నాలజీ దుర్వినియోగం గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల మానసిక ప్రవర్తనపై కూడా దృష్టి పెట్టాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రెసిడెంట్ బ్రహ్మచారి,ప్రమోద్ ,కార్తీక్,వెంకటేష్ ,జగన్మోహన్,అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అందరు వ్యవహారించాలి.

గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్.ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఏ మోరి, ఆర్ సి ఓ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్ లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ ప్రాంతం లలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తుల నుండి వివరాలను తెలుసుకున్నారు. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి, జరిమానాను విధించడం,ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేయడం జరిగిందని తెలియజేశారు.అనంతరం స్థానికులతో ఏసీపీ , సీఐ గమాట్లాడి ఆ ప్రాంతం లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఇతర రాష్టాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం ఉన్నదని,గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత రేషన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని ఏసీపీ అన్నారు.కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పి ఎస్ ఐ లు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.





# మెగా జాతీయ లోక్ అదాలత్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ లో 732 కేసులు పరిష్కరం అయ్యాయని మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి ఎన్. ప్రశాంతి తెలియజేసారు.



ఇందులో భాగంగా 2 బెంచీలు ఏర్పాటు చేయబడ్డాయి. లోక్ అదాలత్ లో బాగంగా మామ కోడలైన లంక వెంకటేశ్వర్లు లంక రాధ మద్య భూ తగాధని పరిష్కరించి అవార్డు కాపీ అందజేయడం జరిగింది. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 428 కేసులు అలాగే అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో 299 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వేముల దీప్తి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అబ్రహం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జున్ను భద్రయ్య, బార్ ప్రెసిడెంట్ బి పుల్లారావు, మధిర టౌన్ , రూరల్, ఎర్రుపాలెం ఎస్సైలు పాల్గొన్నారు. సీనియర్ జడ్జి యన్.ప్రశాంతి మాట్లాడుతూ కక్షీదారులు తమ సమయాన్ని, ధనాన్ని వృధా చేసుకోకుండా రాజీపడదగినటువంటి కేసులు రాజీ పడాలని, రాజీమార్గమే-రాజమార్గమని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకొకసారి జరుగుతుందన్నారు.కేసులు రాజీ పడదగినట్లయితే ఎప్పుడైనా కొట్టివేయడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఆక్సిడెంట్, లోన్ ఆస్తి తగాదాలు, తదితర కేసులు కొట్టివేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పోలీసు సిబ్బంది కోర్టు సిబ్బంది పారా లీగల్స్ కన్నెపోగు వెంకటేశ్వర్లు (కెవిఆర్) వెంకట్ సుజాత కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లాన్ టెన్నిస్ అంతర-విభాగపు పోటీలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 13/ కొత్తగూడెం: ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌతంపూర్‌లోని లాన్ టెన్నిస్



కోర్టులో ఈరోజు లాన్ టెన్నిస్ అంతర-విభాగపు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా డిప్యూటీ పర్సనల్ మేనేజర్ జి. హరీష్ (గౌరవ కార్యదర్శి), ఏఐటీయూసీ ప్రతినిధి శ్రీ సముద్రాల సుధాకర్, మరియు ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ జి. హరీష్ మాట్లాడుతూ, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. కొత్తగూడెం ఏరియా ప్రతిభను చాటిచెప్పడానికి, క్రీడాకారులు రీజనల్, కంపెనీ, మరియు కోల్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని ఎక్కువ బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.యూనియన్ ప్రతినిధులు కూడా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి. హరీష్ తో పాటు, ఏఐటీయూసీ ప్రతినిధి సముద్రాల సుధాకర్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ . వెంకటేశ్వర్లు, మరియు ఇతర క్రీడాకారులు, సభ్యులు పాల్గొన్నారు.



# కీర్తిశేషులు ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎంపీ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 13,ఇటీవల మృతి చెందిన బీహెచ్ఈఎల్ కార్మిక నాయకుడు ఎల్లయ్య నివాసానికి శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లయ్య మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో, వారి హక్కుల సాధనలో ఎల్లయ్య ఎల్లప్పుడూ ముందుండి పోరాడిన నాయకుడని రఘునందన్ రావు గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ ఎంపీతో కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన కలలు నిజం కావడానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కేబుల్ ఆపరేటర్లకు మద్దతు బిజెపి నేతలను హౌస్ అరెస్ట్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రాపురం సెప్టెంబర్ 13, రామచంద్రపురంలో ఉమ్మడి మెదక్-నిజాంబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డిలను పోలీసులు ఈ రోజు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.ఇందిరా పార్క్ వద్ద కేబుల్ ఆపరేటర్లు సమస్యల



పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాకు బీజేపీ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణలో చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, అయితే ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో వ్యవహరిస్తోందని విమర్శించారు.తమపై జరిగిన అక్రమ హౌస్ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.బీజేపీ నేతలు “గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోంది” అని వ్యాఖ్యానించారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహిళలు పని చేసే చోట్ల లైంగిక వేధింపుల నివారణకు పోష్ ,యాక్ట్ , షీ-బాక్స్ పోర్టల్

మెదక్ జిల్లా సంక్షేమాధికారిణి హేమభార్గవి ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది సెప్టెంబర్ 13) మెదక్? జిల్లాలో పోష్? చట్టంతో పాటు షీ%-%బాక్సు పోర్టల్?ను తప్పకుండా అమలు చేయాలని ఈ విషయంలో మహిళలు పనిచేసే ప్రదేశాల్లో సురక్షితమైనవిగా ఉండేలా 2013లో భారత ప్రభుత్వం వీటిని అమలులోకి తీసుకువచ్చిందని జిల్లా సంక్షేమాధికారిణి (డీడబ్ల్యువో) హేమభార్గవి అన్నారు. ఈ మేరకు శనివారం మాట్లాడుతూ... మహిళలు పని చేసే ప్రదేశాల్లో వాటిని సురక్షితమైన ప్రదేశాలుగా నిర్ధారించడానికి భారత ప్రభుత్వం మహిళలపై లైంగిక వేధింపులు, వాటి పరిష్కారానికి పోష్? చట్టం అములు చేసిందన్నారు. ఈ చట్టం ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పని చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులు లేకుండా ఉండేందుకు అంతర్గత ఫిర్యాదుల పరిష్కారానికి షీ%-% బాక్స్ పెట్? పోర్టల్?లో నమోదు చేసుకోవాలని హేమభార్గవి వివరించారు. దీనికి సంబంధించి కమిటీ సభ్యుల వివరాలను సమర్పించడానికి 10 మంది అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు అంతర్గత కమిటీని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ షీ%-%-బాక్స్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.షేబాక్స్. ఎన్ఐసి .ఇన్ ఆన్?లైన్? ప్లాట్?ఫారాన్ని ప్రారంభించిందని డీడబ్ల్యువో హేమభార్గవి తెలిపారు. దీని ద్వారా లైంగిక వేదింపులను ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగులు, సిబ్బంది నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదును త్వరిత పరిష్కారం కోసం సంబంధిత అంతర్గత కమిటీ, స్థానిక కమిటీకి పంపడం జరుగుతుందన్నారు. అలాగే మహిళ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫిర్యాదు, సహాయానికి సంప్రదించాలని హేమభార్గవి కోరారు.

# వరద ఉధృతి పరిశీలన





జిల్లా అదనపు కలెక్టర్,అదనపు ఎస్పీలి ప్రజాగొంతుక (పాపన్నపేట,సెప్టెంబర్ 13)ఏడుపాయలలో అమ్మవారిని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేశ్,అదనపు ఎస్పీ మహేందర్ శనివారం వివిధ సమయాలలో దర్శించుకున్నారు. రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. వనదుర్గమ్మ ప్రధాన ఆలయం ముందు వరద నీటి ప్రవాహ ప్రాంతాన్ని పరిశీలించారు. తాజా పరిస్థితిని ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు చేశారు. సూర్య శ్రీనివాస్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

# బాలకృష్ణయ్య గారికి నివాళులు అర్పించిన నాయకులు



గండీడ్ సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కొండాపూర్ మాజీ ఎంపిటిసి రాయిని బాలకిష్టయ్య గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళు లర్పించిన మాజీ ఎంపీపీ కొమురె లక్ష్మయ్య, మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, ఖాదర్, కొండాపూర్ దస్తయ్య, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ ఆఫ్ సొసైటీ ఇండియా వారి ఉచిత మెడికల్ క్యాంపును






ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్ ఉప్పల్ నియోజకవర్గం, ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ నందు ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్, డిసబిలిటీ ఆఫ్ పర్సన్స్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా వాళ్ళ సౌజన్యంతో డాక్టర్ పీపా ,నర్స్ శాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఈ ఉచిత మెడికల్ క్యాంపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి.అనిల్ కుమార్ ప్రారంభించడం జరిగినది .అనంతరం ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ,మహిళలు, యువకులు పెద్దలు తదితరులు సుమారుగా వందమందికి పైగాపాల్గొని వారి సమస్యనునివృత్తి చేసుకోగలిగినారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి ,స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చౌదరి ,అలాగే కాలనీ అధ్యక్షులు డాక్టర్ కాటర్ల బాబు ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు

# ఫారెస్ట్ అధికారులు అక్రమంగా అరెస్టు చేసిన 16 మంది ఆదివాసులను వెంటనే విడుదల చేయాలి







అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ లాల్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యంను వెంటనే నిలిపివేయాలని, అరెస్ట్ చేసిన 16 మంది ఆదివాసి మహిళలను వెంటనే విడుదల చేయాలని, దమ్మన్నపేట అటవీ ప్రాంతంలో పోడు రైతులు వేసుకున్న గుడిసెలను, పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై కేసులు పెట్టాలని, ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పత్రికా విలేకరులను రానీయకుండా పోవడాన్ని నిరసిస్తూ అఖిలభారత రైతు కూలి సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మార్క్స్ భవన్ లో ప్రెస్ మీట్ లో ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ .లాల్ కుమార్ మాట్లాడుతూ.దమ్మన్నపేట అటవీ ప్రాంతంలో పోడు చేసుకుని సాగు చేస్తూ అనేక తరాల నుండి ఆదివాసులు తమ జీవనాన్ని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సందర్భంలో ఫారెస్ట్ అధికారులు రిజర్వుడ్ ఫారెస్ట్ పేరుతో ఆదివాసులను అడవులకు నుండి వెళ్ళగొట్టడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు . పులుల మీద ఉన్న ప్రేమ ఆదివాసి గిరిజనులపై ఈ ప్రభుత్వానికి లేదు.అందులో భాగంగానే జీవో నెంబర్ 49ను తీసుకొచ్చేసి ఆదివాసులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. దమ్మన్నపేటలో దాదాపు 80 ఎకరాలలో వారు సాగు చేసుకుని పత్తి పంట పెట్టుకుంటే ఆ పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా ధ్వంసం చేస్తూ వారి గుడిసెలను తొలగిస్తూ వారికిని ఎక్కడికి అక్కడ అరెస్టు చేస్తూ భయభ్రాంతులను గురి చేస్తూ ఆదివాసుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. అమాయకమైన ఆదివాసుల మీద దాదాపుగా 300 మంది పైచిలుక ఫారెస్ట్ అధికారులు, పోలీసు వారిపైన వీరంగం సృష్టిస్తున్నారు. ఒకవైపు ప్రజా పాలన పేరుతో రేవంత్ ప్రభుత్వం మేము పోడు రైతులందరికీ పట్టాలిస్తామని హామీల వర్షం కురిపిస్తూ మరోవైపు ఆదివాసులపై సవితి తల్లి ప్రేమ పులకబోస్తున్నారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పత్రికా విలేకరులను కూడా అక్కడికి పోనీయకుండా ఆపి ఆదివాసులను ఉగ్రవాదులుగా చూస్తున్నారు.జెసిబిలతో ఫారెస్ట్ అధికారుల సాయంతో, పోలీసుల అండదండలతో వారిని ఆదివాసులను అడవుల నుండి వెళ్ళగొట్టడానికి సర్వ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో బాంగనే ఈరోజు దమ్మన్నపేటలో వారి యొక్క నిజస్వరూపాన్ని బట్టబయలు చేసిన దాఖలాలు కనబడ్డాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అరెస్టు చేసిన ఆదివాసి మహిళలను వెంటనే విడుదల చేయాలని ,వారి యొక్క గుడిసెలను యధావిధిగా ఉండే విధంగా చూడాలని ధ్వంసమైన పంటకు నష్టపరిహారం చెల్లించాలని దీనికి కారకులైన వారి పైన చట్టపరమైన కేసులు పెట్టి వారికి న్యాయం చేయాలని లేని యెడల అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోడు కొట్టుకున్న రైతాంగాన్ని ఏకం చేసి ఉద్యమానికి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్,నరేష్, దినేష్, రవి, బషీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

వేల కేసుల పరిష్కారం ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 13/ కొత్తగూడెం: జిల్లా న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాటిల్ వసంత్ మార్గదర్శనంలో జిల్లాలోని అన్ని కోర్టుల్లో ఏర్పాటు చేసిన 11 బెంచీల ద్వారా పెద్ద సంఖ్యలో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శ పాటిల్ వసంత్ మాట్లాడుతూ, కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ముఖ్యంగా, ఒక వైవాహిక వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుని తిరిగి ఒక్కటైన దంపతులకు ఆయన స్వయంగా అవార్డు అందజేసి అభినందించారు. రాజీ మార్గమే ఉత్తమమని, చిన్న తగాదాలను కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో జీవించాలని కక్షిదారులకు సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఎం. రాజేందర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులకు ఇచ్చే అవార్డు తుది తీర్పుగా ఉంటుందని స్పష్టం చేశారు. కక్షిదారులకు ఎస్‌బీఐ సౌజన్యంతో పులిహోర, మంచినీటి సదుపాయాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కె. సాయి , బి. రవికుమార్, వి. వినయ్ కుమార్, మెండు రాజమల్లు, పి. పివిడి లక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, బ్యాంక్, పోలీస్ అధికారులు, జిల్లా కోర్టు సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు. ఈ లోక్ అదాలత్, కేసుల సత్వర పరిష్కారానికి ఒక మంచి అవకాశాన్ని కల్పించి, ప్రజలకు న్యాయం సులభతరం చేయడంలో తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపించింది.

# అల్పాహారం పంపిణీ అభినందనీయం




జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ అభినందనీయమని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన లోక్ అదాలత్ కు హాజరైన ప్రజలకు లయన్స్ ఇంటర్నేషనల్ 320ఈ రీజియన్ 5 ఆధ్వర్యంలో గుడిపూడి వెంకటేశ్వరరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా గత 23 రోజులుగా అల్పాహార పంపిణీ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్,అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమత, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. వెంకటరమణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిర్యాల సుధాకర్, మాజీ ఎమ్మెల్యే,లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ ఆర్సీ కొండా సంతోష్, సెక్రెటరీ గుండా లక్ష్మయ్య, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వర్ల రావు, పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, పటేల్ నరసింహారెడ్డి, యామ రామ్మూర్తి, ఈగ దయాకర్ గుప్త,చీకూరి కృష్ణ, బొమ్మగాని శ్రీనివాస్, హరి, మిర్యాల రామ్మూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం లో వ్యవసాయ



వ్యవసాయం సేద్యానికి రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి రైతులకు యూరియా అందించడం లో క్రేంద ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి క్రేంద ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు తెలంగాణ రాష్ట్ర ఎంపీ లు మరియు జిల్లా ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వైఫల్యం వల్లనే రైతులు ఇబ్బంది పడుతున్నారు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులు పై చిలుకు వుండగా మన రాష్ట్రానికి ఐదు లక్షల టన్నుల మాత్రమే వచ్చాయని క్రేంద ప్రభుత్వం వైఫల్యం కారణంగానే రైతులకు రావాల్సిన యూరియా అందకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వుందన్న ఓకే ఒక ఉద్దేశ్యంతో బిజెపి ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం పైన కక్ష్య తో రైతులను ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటు.ఇప్పటికైనా క్రేంద ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటా యూరియా రైతులకు వెంటనే అందించాలని లేనిపక్షంలో బిజెపి ఎంపీ లను ముట్టడిస్తామని ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ హెచ్చరించారు...

## తేజ్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కర్నాటి వెంకటేశ్వర రెడ్డి శ్రీ శరత్ జ్యోతి కుమారుడు తేజ్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ మరియు మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన వెంకటేశ్వర రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తేజ్ అవినాష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుని కోరుకున్నారు

మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం14 సెప్టెంబర్ 2025



## నూతన టెక్నాలజీ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన.. ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ లో ఫోటో ట్రేడ్ ఎక్స్పో జరగనుంది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ ఫోటో వీడియోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఆలయ ఆవరణలో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను పోతపల్లి ఎస్సై దీకొండ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ మాట్లాడుతూఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు దోహదపడతాయని తెలిపారు. కొత్త కెమెరాలు, ప్రింటింగ్ టెక్నాలజీ, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి ఈ ఎక్స్పో గొప్ప వేదిక అవుతుందని అన్నారు. జిల్లాలోని ప్రతి ఫోటో, వీడియోగ్రాఫర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.



## తెలంగాణ నినాదం నిజాలు:

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

రాష్ట్ర రావణ కాష్టామా రనమెరిగిన నినాదమా
రంజిల్లే వరమా రాశులతో నింపే కళ్ళమా!!
బ్రతుకులు మారనిక బలిదానాలకు నెరవని
బోసిపోయిన భ్రమలను వికసించడానికి వెలసిన!!
దాగి ఉన్న దాష్టికాలను తరమడానికి
మలినం లేని మనస్సులను ఒక్కతాటిపై తేనిక!!
బిడు భూములను చదును చేయ జరిపిన అరకలాగా
అందరం అంచలంచలుగా రాష్ట్ర అవతరణ ఆవశ్యకాన్ని వివరించిన అంశమా!!
చరిత్రను తిరగరాయ సమయానికి చెమటోడ్చిన
రాజకీయ జండాలను రణములో రగిలించిన తీరు!!
తెలంగాణ రాష్ట్రమా తెగింపు తెగువల ఫలితమా!!

బీజం వేసిన విత్తనాల చక్రమా ఎద్దుల బండి అంతరమా
నిత్యం సాగే సమరమా సమాలోచనల సత్కార్యమా!!
ఒంట్లో నెత్తురు ఆవిరైన అరుపులు అంశమా
అనునిత్యం పరిచయమయ్యే సూర్యుని తేజమా!!
అమావాస్యను మించిన చీకటి వెనుకబాటు తనమా
పౌర్ణమి వెలుగుల పదిలమైన జిలుగుల ఊహలేనా!!
జాతుల తేడా చూపని వెన్ను తట్టిన మేలుకొలుపు నినాదమా
అంతిమ శ్వాస వదిలిన అక్షర దేవుళ్ళ శ్వాసమా!!
తెలంగాణ రాష్ట్రమా తెగింపు తెగువలా ఫలితమా!!

చదువుల తల్లి నీడలో వెలిగిన అంశమా
చెరబాటును విడదీసిన సాక్షర సాక్ష్యం!!
యూనివర్సిటీలో ఉరిమిన ఉత్పాతమ
వాడ వాడలా మారుమోగిన ఆవిర్భావమా!!
కవుల కళములో కరిగిన పెన్నుల సాగరమా
ఎత్తుల పదును పరిచయం చేసిన ప్రణయమా!!
పరిభ్రమణ ఫలితాల నుండి పంచన చేరిన
పరిడ విల్లిన ప్రజల ఆశయమా!!
తెలంగాణ రాష్ట్రమా తెగింపుల ఫలితమా!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## మాజీ ప్రభుత్వ విప్ ఓదెలును కలిసిన నాయకులు

భీమారం సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక చంద్రశేఖర్ నాంపల్లి:మాజీ ప్రభుత్వ విప్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ను శనివారం మందమర్రి లోని 2వ జోన్ లో గల ఆయన నివాసం లో పలువురుజర్నలిస్టులు , రాజకీయ,కుల సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు. గత కొన్ని నెలలుగా నల్లాల ఓదెలు అనారోగ్య కారణం గా హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆయన క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లాధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్, మందమర్రి సీనియర్ నాయకుడు ఎం డీ అబ్బాస్ మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యే గా సేవలందించిదించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సాదించుకుకున్న వ్యక్తి గా ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు.రాజకీయాల్లో పార్టీ కతీతంగా సేవలందించి అజాత శత్రువు గా వెలుగొందార నీ ఆయన క్షేమంగా ఉండాలని కోరుతూ ప్రజలు పూజలు నిర్వహించడం పట్ల ఆయనపై ప్రజలకున్న అభిమానం అపార మన్నారు. భవిష్యత్ లో మంచి రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల సదానందం, జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు శ్రీ శైలం, మొగుళ్ళ పల్లి దామోదర్,రాగిది రాంరెడ్డి, చెనిగారపు జనార్దన్, విజయ్, గూడూరు వెంకట్రాజం, యాది రెడ్డి, రాజేందర్,శ్రీనివాస్, ఓ. సాగర్ బాబు,ఎం. డీ ,మజార్, తదితరులు.. పాల్గొన్నారు

## ప్రియుడి మోజులో పడి కన్న కూతుర్ని కడతేర్చిన ససాయి తల్లి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13: మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో ప్రియుడు మోజులో పడి కన్నా కూతుర్ని కడ తీర్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే శభాష్ పల్లి గ్రామానికి చెందిన కోట్ల రాజు తన కుమార్తె మమతను ఐదు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం, వడ్డేపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తో వివాహం జరిగింది. మమతకు ఒక బాబు, బాబు ఒక పాప ఉన్నారు. పాప తనుశ్రీ రెండు సంవత్సరాలు అయితే తల్లిగారి గ్రామమైన శభాష్ పల్లి కి మమత వస్తుండేది. అదే క్రమంలో శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ తో పరిచయం ఏర్పడే అధికస్త వివాహేతర సంబంధంగా దారితీసింది. గత సంవత్సరం నుండి వీరు అక్రమ సంబంధం ఏర్పరచుకున్నారు. కొన్ని రోజుల క్రితం తన పిల్లలను తీసుకొని వచ్చిందని మే 21 మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మమత తన కొడుకు చరణ్ ను తల్లి గారి ఇంటి వద్ద ఉంచి, కూతురు తనుశ్రీని తీసుకొని అత్తగారింటికి వెళ్తున్నానని చెప్పి వెళ్ళింది. తర్వాత తన అల్లుడు భాస్కర్ మా ఇంటికి మమత రాలేదని చెప్పగా కూతురు మమత కు ఫోన్ చేయగా కలవలేదు. చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేకపోవడంతో మమత తండ్రి కొట్ల రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.గత నాలుగు నెలల కిందట మమత ప్రియుడు ఫయాజ్ తో కలసి రెండు సంవత్సరాల చిన్నారి తనుశ్రీని గొంతు పిసికి చంపి గ్రామంలోని చెరువు కట్ట వద్ద పూడ్చి పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా భాస్కర్ మమత గుంటూరు జిల్లా నరసన్నరావుపేట మండలం, కనుపర్రు గ్రామంలో ఉంటున్నారని టెక్నికల్ ఈవిడెన్సు ద్వారా తెలియగా తూప్రాన్ సిఐ, శివంపేట ఎస్సై లు ప్రత్యేక బృందాలను అక్కడకు పంపి తూప్రాన్ తీసుకురావడం జరిగింది. కేసును ఛేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, శివంపేట పోలీస్ సిబ్బంది మహేందర్,విష్ణువర్ధన్ రెడ్డి,గణేష్ మరియు ఐటీ కార్డు సిబ్బందిని డిఎస్పి అభినందించడం జరిగింది.






## అచ్చంపేటలో క్షత్రియ బొందిలి మహాసభ అంగరంగ వైభవంగా

ప్రజా గొంతుక ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణం శనివారం క్షత్రియ బొందిలి సమాజానికి చరిత్రాత్మకమైన వేదికగా మారింది. అఖిల భారత క్షత్రియ బొందిలి మహాసభ, మనికర్ణిక ఉదాన్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షమ్స్ ఫంక్షన్ హాల్లో జిల్లా మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై, సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సభలో పాల్గొన్న రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి మాట్లాడుతూ, “బొందిలి సమాజం వెనుకబడటానికి కారణమైన అవరోధాలను తొలగించేందుకు ఈ మహాసభలు మార్గదర్శకంగా నిలవాలి” అని పేర్కొన్నారు.అఖిల భారత అధ్యక్షుడు మన్విందర్ సింగ్, జాతీయ నాయకురాలు పండరిబాయి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక తదితరులు సభలో ప్రసంగించి, సమాజ అప్లిఫ్టమెంట్ పై దృష్టి సారించారు.కార్యక్రమ నిర్వాహకులుగా ఏబీకేఎం జిల్లా అధ్యక్షురాలు సంగీతాబాయి, రాంబాయి, సంధ్యాబాయి, సరోజాబాయి, సత్యనారాయణ సింగ్ తదితరులు ముఖ్యపాత్ర పోషించారు.నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన బొందిలి కులస్థులు సభను విజయవంతం చేశారు. సభా ప్రాంగణం నినాదాలతో మార్మోగింది.



## వీరేశాన్ని శాలువాతో సత్కరించిన ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీ రంగంలో విశేష కృషి చేస్తూ ముందుకు సాగుతున్నాడు. పోత్కపల్లి కేంద్రంలో మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, తన సృజనాత్మకతతో ఫోటోగ్రఫీలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. తాజాగా ఆగస్టు నెలలో జరుపుకున్న వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో విజేతగా నిలిచి ఘనత సాధించాడు.ఈ విజయాన్ని పురస్కరించుకొని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ శనివారం ప్రత్యేకంగా వీరేశాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ,, ఫోటోగ్రఫీ అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా కళ. ఇరుకుల్ల వీరేశం ప్రతిభకు ఈ అవార్డు నిదర్శనం. రాబోయే రోజుల్లో ఆయన అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి మరెన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, పాల్గొని వీరేశానికి శుభాకాంక్షలు తెలిపారు. ఒక చిన్న గ్రామం నుండి ప్రారంభమై, రాష్ట్రస్థాయి విజేతగా నిలిచిన వీరేశం ప్రయాణం యువతకు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు. ఫోటోగ్రఫీ రంగంలో తన ప్రతిభను నిరూపిస్తూ, పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ల గౌరవాన్ని రాష్ట్రస్థాయిలో నిలబెట్టినందుకు అందరూ గర్వం వ్యక్తం చేశారు.

## యూరియా గోదాం ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం ప్యాక్స్ కు అనుబందంగా మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఎరువుల గోదాంను ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు.మల్లన్న పేట గ్రామంలో ప్యాక్స్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి ఇటీవల వినతి పత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా మొదటగా మల్లన్నపేట గ్రామానికి ఎరువుల గోదాం ను మంజూరు చేయగా, స్థానిక నాయకులతో కలిసి భీమా సంతోష్ ప్రారంభించారు గోదాం ఏర్పాటు కు కృషి చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ,ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ మరియు గ్రామ ప్రజలు రైతుల కృతజ్ఞతలు తెలియజేసారు








## 500 కోట్ల విలువైన ఇంటర్మీడియట్ భూముల విముక్తి

శంషాబాద్‌లో హైడ్రా కమిషనర్ ఆదేశాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రజా గొంతుక.శంషాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయ్ ప్రాంతంలో 12 ఎకరాల విలువైన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ భూములు విముక్తి పొందాయి. 2011లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 17లో ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించిన ఈ భూమిపై నేటివరకు ఎలాంటి నిర్మాణాలు జరగకపోవడంతో, అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టి ఆక్రమణకు పాల్పడింది.ప్రభుత్వ భూములపై కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించిన హైడ్రా అధికారులు, శంషాబాద్ రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అనేక చోట్ల ఆక్రమణలు బయటపడ్డాయి. అందులో భాగంగా సాతంరాయ్ సర్వే నం.17లో 12 ఎకరాల భూమి కబ్జా గురైనట్లు గుర్తించిన కమిషనర్ రంగనాథ్, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు.శంషాబాద్ ఆర్డీఐ, స్థానిక పోలీసులు, అదనపు బలగాల సమక్షంలో జేసిబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేసి భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్ గౌడ్ హెచ్చరిస్తూ ం “ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వదిలేది లేదు. స్వాధీనం అయ్యేవరకు కఠిన చర్యలు తప్పవు” అని స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ప్రతిఘటన తప్పదు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 13 / కొత్తగూడెం : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శనివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతో గౌరవ సుప్రీం కోర్టు ప్రైవేటుకు నిరాకరిస్తూ గైడ్లైన్స్ విడుదల చేసిందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలుచేయకుండా కార్మికులను మోసం చేస్తోందని, వేతన పెంపు హామీని నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ పథకం లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు రూ.25లకు నిర్ణయించి విడుదల చేయాలని, సాధ్యంకాని పక్షంలో నిత్యావసరాలు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిభద్రత కల్పించేందుకు గుర్తింపు కార్డులతోపాటు, తహసీల్దార్ల ద్వారా ప్రొసీడింగ్ అర్డర్లు ఇచ్చి డ్రస్ కోడ్ అమలు చేయాలని కోరారు. ఏ సంస్థలో లేని విధంగా ప్రభుత్వం ఏడాదికి 10 నెలల వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటోందని, ఏది సరైంది కాదని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ మాట్లాడుతూ వంట కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్ అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పరిరక్షణకోసం నిలబడి పోరాడేది ఏఐటీయూసీనేనని, ఏఐటీయూసీ పక్షాన చేరి కార్మికోధమాలకు మరింత బలాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి లక్ష్మి, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణం పై సమీక్ష.

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 13 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను నూతన భవన నిర్మాణ పనుల ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సమీక్షించారు. 1. భవన నిర్మాణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా మరియు అత్యాధునిక నిర్మాణం చేపట్టడం. 2. పాఠశాల లోపల అన్ని వసతులు మరియు కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మాణం చేయడం. 3. పాఠశాలని 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేసే విధంగా కృషి చేయడం. 4. వరద నీళ్లు స్కూల్ లోపలకి రాకుండా నివారించే విధానం వీటిపై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ,కె.వి. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్రు, స్థానిక నాయకులు సురేష్ కురుమ, కుమార్, యాదగిరి, శివ ముదిరాజ్, రమేష్, ఆశ తదితరులు పాల్గొన్నారు.



# పల్లే మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యశాల

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ పెగడపెల్లి మండలం సెప్టెంబర్ 17 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి అక్టోబర్ 2 గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కట్ట మహేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ పదకొండున్నర ఏళ్ల నరేంద్ర మోదీ పాలన ఒక స్వర్ణ యుగమని ప్రధానమంత్రితో సహా ఏఒక్క మంత్రి అవినీతి ఆరోపణలు లేవని పొరుగు దేశాలు సైతం నరేంద్ర మోదీ లాంటి ఆదర్శ పాలన కావాలని కొనియాడుతున్నారని అన్నారు. ఇలాంటి గొప్ప నాయకుని జన్మదిన వేడుకలు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,చెట్లు నాటడం స్వచ్ఛ భారత్ లో భాగంగా మండలంలోని పాఠశాలలు ఆలయాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి ఇంటింటికీ తీసుకెల్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ జక్కుల హరీష్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంకటి రవీందర్ రెడ్డి ఐటీ సెల్ నేదర్ సాయి ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య,షేరు అంజన్న, కొత్తూరి బాబు, ఉపాధ్యక్షులు కోట మల్లేష్, వరద రాము, గణంతుల పరశురామ్, కార్యదర్శి కడారి జనార్ధన్ మండల నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జ్ లు గంగాధర కన్నం పవన్ శ్రీనివాస్ క్యా స నవీన్ మారుకొండ రాజిరెడ్డి చేపూరి సురేశ్ సీనియర్ నాయకులు చింతకింది కిషోర్ తడగొండ అంజన్న కాశెట్టి రాజు బల్కం కుమారస్వామి పూసల సునీల్,మహేష్ పాలోజు శ్రీరామ్ మ్యాక భాస్కర్ రెడ్డి పెద్ది బీరయ్య పోతుగంటి రాజేశం గణాంతుల ప్రవీణ్ గానంతల కొమురయ్య క్యా స సాగర్ తదితరులు పాల్గొన్నారు





# పెద్దకుడి చెరువు సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 13 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ విలేజ్ పెద్ద కుడి చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా రూ.1 కోటి 93 లక్షల రూపాయల అంచనావ్యయంతో చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రైనేజి వ్యవస్థ మల్లింపు కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాల తో చేపెట్టాలని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు, చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం

200 పైగా సంస్థల ఉత్పత్తులు ప్రదర్శన %-% దేశ విదేశాల నుంచి సందర్శకుల రాకప్రజా గొంతుక.శంషాబాద్ : ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో "బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025" పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు శనివారం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్‌గా ఇది గుర్తింపు పొందింది. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించాయి. భారత్, మధ్యప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారని నిర్వాహకులు తెలిపారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపార నాయకులు, పరిశ్రమలతో మమేకమయ్యే వేదికగా ఈ ఎక్స్‌పో నిలుస్తుందని చెప్పారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంఎస్ఎంఈల భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్రపై ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూహెూ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేంద్రన్ దండపాని, జెట్‌సెట్‌గో ఏవియేషన్ సీఈఓ కనికా తెక్రివాల్, లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత రాజీవ్ తల్రేజా తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ %-% "ఇది కేవలం ఎక్స్‌పో మాత్రమే కాదు, కొత్త ఆలోచనలకు రెక్కలివ్వే ఎకోసిస్టం. సహకారాలు, వ్యాపార అవకాశాలకు ఇది వేదిక" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు, 121 కాన్క్లేవ్, స్టాండ్‌అప్ కామెడీ, సంగీత వినోదం వంటి ప్రత్యేక కార్యక్రమాలు సందడిని పంచాయి. చివరి రోజు డీజే పరొమా సంగీతంతో గ్రాండ్ ఫినాలే జరగనుంది. అవార్డులతో పాటు బీఎన్ఐ మూల సిద్ధాంతమైన "గీవర్స్ గెయిన్" ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఈవెంట్‌కు శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్‌గా, ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ %ฉ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 76 దేశాల్లో 3.45 లక్షల సభ్యులతో ఉన్న బీఎన్ఐ, గ్లోబల్ నెట్‌వర్కింగ్‌లో అగ్రగామిగా కొనసాగుతోంది. హైదరాబాద్ చాప్టర్ 4,500 సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రీజియన్‌గా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది.ఖ





# నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా బాలికల హాస్టల్ నందు చదువుతున్న విద్యార్థిని ల తల్లిదండ్రుల కమిటీ ని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కోట లోకేష్ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకాల విజయకుమారి సమక్షంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గొల్లమందల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రిన్సిపాల్ మేడం మరియు ఉపాధ్యాయుల సమక్షంలో అందరి తల్లిదండ్రుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక చేయటం జరిగింది. ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్ మాట్లాడుతూ గురుకులాల రక్షణ మన బాధ్యత అనే నినాదంతో 2016 న ప్రారంభమైన అసోసియేషన్ నేడు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల వ్యాప్తి చెంది జిల్లాల కమిటీలు మండల కమిటీలు గ్రామ కమిటీలు వేస్తూ గురుకులాల పాఠశాలలందు విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు చదువులు ఆరోగ్యం పట్ల తీసుకునే చర్యలు ప్రతి ఒక్కటి నేడు ఎన్నిక కాబడుతున్న పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులందరూ అనుక్షణం పాఠశాల యందు తనిఖీలు చేయాలి అని మీ ద్వారా అసోసియేషన్ కి కానీ పాఠశాలకు కానీ ఎటువంటి చెడ పేరు రాకూడదు అని మీ ద్వారా మరి ఎంతోమంది చైతన్యం చెంది సేవా దృక్పథం కలిగి ముందుకు రావాలి అని చెప్పినారు నేడు ఎన్నిక అయినటువంటి అధ్యక్షులు డి చంద్ ప్రధాన కార్యదర్శిడి నరసింహారావు మరియు కమిటీ సభ్యులు అందరికీ కూడా అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్( టీ జి పి ఏ) ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి కొల్లి వర్మమరియు వైరా గురుకుల పాఠశాల పేరెంట్స్ లక్ష్మణ్ శ్రీనివాస్ మాధవి గోపిక నిరోషా రాము రామారావు లక్ష్మీనారాయణ బాలకృష్ణ సుమన్ ఇసాక్ దాసు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ ను కలిసినా నవదుర్గా సేవా సమితి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి పట్టణ కేంద్రంలో న్యూ టిటిడి కళ్యాణ మండపం లో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల సెప్టెంబర్ 22 నుండి జరిగే ద్వాదశ శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన నవదుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు



# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 13 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆత్మకల్ప ఇంసెంబ్లీ శ్రీదేవి గిరీష్ చంద్ర శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ, గణేశా స్తుతి, కృష్ణ శబ్దం, నటేశ కౌతం, బృందావన నిలయే, శివాష్టకం, దశావతార శబ్దం, ధనశ్రీ తిల్లాన మొదలైన అంశాలను కుమారి ఆత్మిక గిరీష్ చంద్ర, సహస్ర దేవి, భవిష్య, తన్వి, కమలిక, స్నేహిక ప్రదర్శించారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం14 సెప్టెంబర్ 2025

# ఈనెల15న ఎమ్మార్వో కార్యాలయాలు దిగ్బంధనం

20వ తేదీన గ్రామపంచాయతీల ముందు జరిగే దీక్షలను జయప్రదం చేయండి బోయ లింగస్వామి మాదిగ యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రదాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ వికలాంగులకు మరియు చేయుత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం వికలాంగులకు 6000 వేలు,చేయుత 4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హెచ్చరించారు.చౌటుప్పల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయాల దిగ్బంధనం మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లను పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం వేలాది మంది వికలాంగులు మరియు చేయుత పెన్షన్ దారులతో ఎమ్మార్వో కార్యాలయాలను వేలాదిమంది పెన్షన్ దారులతో దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్దారులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తమ వైఖరిని మార్చుకొని వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని మరియు నూతన పెన్షన్లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకంఢ్ల శ్రీనివాస్ వికలాంగుహక్కుల సంఘం జిల్లా నాయకులు ఎర్ర వీరయ్య ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్ వికలాంగుల సంఘం మండల నాయకులు గడ్డం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ సేనను గ్రామ గ్రామనా బలోపేతం చేస్తాం

# జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెలలో జరిగిన సమావేశంలో కేటీర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా కర్నాకంటి అంజన్ రెడ్డి నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ హామీల అమలు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై నిరంతరంగా ప్రశ్నిస్తామని తెలిపారు. అంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపుతూ, కెసిఆర్ మూడవసారి సీఎం కావడానికి కృషి చేస్తామని తెలిపారు.



# మండలంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ

చరిత్ర ను వక్రీకరించాలని చూస్తే సహించేది లేదు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్ర కమ్యూనిస్టులదే సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రజా గొంతుక సెప్టెంబర్ 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సభ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర ను వక్రీకరించాలని చూస్తున్నారని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఎటువంటి సంబంధం లేని వాళు ్ళ కూడా చరిత్ర కారులు గా చెలామణి అవ్వాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు.ఆనాటి నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటన్ని నడిపింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.భూమి కోసం భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటం ఎందరో కమ్యూనిస్టు కార్యకర్తలు,నాయకులు అమరులైనారని అన్నారు.ఆనాడు దొరల పెత్తనానికి వ్యతిరేకంగా విరోచితమైన పోరాటన్ని నిర్వహించారని భూస్వాముల దగ్గర ఉన్న భూములను 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని దొరల అన్యాయాలను అక్రమాలను అరికట్టి దొరల గడీలను బద్దలు కొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు.విమోచన అనే పేరు రాజకీయంగా ఎదగాడానికి కొందరు చరిత్ర ను వక్రీకరించాలని చూస్తున్నారని ఇటువంటి కుట్రలు మానుకోకపోతే తెలంగాణ ప్రజలు చూస్తు ఉరుకోబోరని తెలిపారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమం లో చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం,బీమి రెడ్డి నర్సింహారెడ్డి వంటి అనేక మంది కమ్యూనిస్టు నాయకుల చరిత్ర ఉందని అన్నారు.మార్క్సిస్టు మేధావి,ఉత్తమ పార్లమెంటీయన్ అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించి ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఏచూరి దేశ పరిస్థితుల పై అధ్యయనం చేసి ఆరంగళం పార్లమెంటు లో ప్రజా సమస్యలను ప్రస్తావించారని ప్రజా సమస్యల పై పట్టు ఉన్న వ్యక్తి ని కోల్పోవడం దేశానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరుని లోటునని అన్నారు.ఏచూరి ఉద్యమాలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు.దేశ వ్యాపితంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని మతోన్మాద రాజకీయాలను ఎండాకట్టాలని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికోట్టాలని,లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు నడుం బిగించింది పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మాలోతు రావూజా,గౌరి నాగేశ్వరరావు,నిమ్మల మధు,పాయం అమల,సోయం కృష్ణ,మంచాల సారయ్య,వర్సా శ్రీరాములు,బైరు ప్రసాద్,గోపాగాని లక్ష్మీనరసయ్య,బుగ్గ వెంకట నర్సమ్మ,గుగులోతు దేవేందర్,పద్దం తిరుపతమ్మ మరియు ఓరుగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.







# 20 లీటర్ల నాటు సారా పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 13 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పెద్ద కోడెపాక గ్రామంలో 20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాలకు వెళ్తే పెద్దకోడేపాక గ్రామంలో పాలకుర్తి సారయ్య అనే వ్యక్తి గుడుంబా అమ్ముతున్నాడు అనే సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సారయ్య ఇంటి వద్దకు వెళ్లి చూడగా వారి టి వద్ద నాటుసారా అమ్ముతు కనిపించడంతో తన ఇంటి వద్ద ఉన్న 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను ,గంజాయి, గుట్కా ,అంబర్, ప్యాకెట్లు అమ్మినచో సదరు వ్యక్తులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీఐ మధు రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి..ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధిర రూరల్ సిఐ మధు ఎస్ఐ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్, పోక్సో చట్టం ఐటి యాక్టివ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మధు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు మీ బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అందుకోసం విద్యార్థులు ఇంటర్మీడియట్ లోనే మంచి మార్కులతో పాసై ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి మరియు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మురళి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






# ప్రధాని మోడీ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు మద్దూరు మండలంలో సేవా పక్షోత్సవ కార్యక్రమాలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:13:: మద్దూరు న్యూస్::భారతదేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించాలని మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో లధ్నూరు గ్రామంలో శనివారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుడుగుల రమేష్ మరియు రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ లు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతు, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తారీకు వరకు, స్వచ్ఛత కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, సేవా పక్షోత్సవాలు కార్యక్రమం మద్దూరు మండలంలో అన్ని గ్రామాలలో కూడా నిర్వహించాలనీ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు సూచిస్తు, దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎక్స్ ఎం.పీ టిసి రాపాక బుచ్చిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్, మండల కార్యదర్శి బొంగోని బాలు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుంభం రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణారెడ్డి సీనియర్ నాయకుడు వీరన్న, మరియు పార్టీ శ్రేణులు కార్యకర్తలు శివకుమార్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజా గొంతుక ప్రతినిధి /పరకాల సెప్టెంబర్ 13 :హనుమకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు సొసైటీ అధ్యక్షులు బొట్లఅరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యల భారిన పడి విష జ్వరాలు అధికం అవుతున్నందున ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారి మేలు కోరి ప్రముఖ వైద్యులు, గోల్డ్ మెడలిస్ట్ విశ్వంత్ రెడ్డి , జనరల్ %ఉ% దయాబెటిక్ ఫిజీషియన్ కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు మరియు ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంచార్జీలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్ , సలహాదారు కాకి సతీష్, కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్ , సుమంత్, దుర్గప్రసాద్, పవన్ , స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య మరియు గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లతవిక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి , ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొనడం జరిగింది.







# వివిధ అభివృద్ధిపనులకుశంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 13 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల తో చేపట్టనున్న థీమ్ పార్క్ అభివృద్ధి పనులకు ఒక కోటి 7 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు రామచంద్రపురం స్మశాన వాటికలో ఒక కోటి 98 లక్షల రూపాయలతో చేపట్టనన్న వివిధ అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ ఐలేష్ యాదవ్ రాజు జిహెచ్ఎంసి ఈఈ సురేష్ డిఈ కృష్ణవేణి సీనియర్ నాయకులు కార్యకర్తలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి.



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పా రావు పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంద్ర రంగారావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ను కలిసి పరామర్శించిన మంత్రి డా.వివేక్ వెంకటస్వామి గంద్ర రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి వివేక్ వెంకటస్వామి .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పోనుగోటి శ్రీనివాసరావు, ఎండి బషీర్, మాజీ జెడ్పిటిసి గజ్జల స్వామి, కాంగ్రెస్ నాయకులు జాడి రాజేశం వివేక్ వెంకటస్వామి అభిమానులు పాల్గొన్నారు



# కళా ఉత్సవంలో స్టేట్ లెవెల్ కి ఎంపికైన శాయంపేట గురుకుల విద్యార్థినిలు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 13 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భూపాలపల్లి విద్యార్థినిలు హన్మకొండ ప్రాక్టీసింగ్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ ఉత్సవానికి వివిధ మండలాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం జరిగిందని ఈ ప్రదర్శనలో గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి స్టేట్ లెవెల్ కి ప్రథమ ద్వితీయ ద్వితీయ బహుమతులు పొందారని శాయంపేట గురుకుల పాఠశాల గైడ్ ఉపాధ్యాయురాలు ఉమారాణి తెలిపారు కళా ఉత్సవంలో స్టేట్ లెవెల్ కి అర్హత పొందిన విద్యార్థులు శ్రీహిత, లాస్య ,టి శ్రీనిధి ,ఎం మనీషా విద్యార్థినిలను అర్హత పొందినందుకు గాను శాయంపేట మండలం ఎంఈఓ బిక్షపతి విద్యార్థినులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు








# పటాన్చెరులో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 13సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎంపీ రఘునందన్ రావు కితాబు నవ సమాజ నిర్దేశకులు గురువులు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజి రెడ్డి గత రెండు దశాబ్దాల కాలంగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ గురువులను సన్మానించడం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ఎంపీ రఘునందన్ రావు కితాబునిచ్చారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశంసించారు నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు హాజరైన వివిధ శాఖల అధికారులు ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు

# ఎన్ని వర్షాలు కురిసినా నీటి జాడ కనిపించని ఆత్మకూరు రాయకుంట చెరువు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూరు సెప్టెంబర్ 13,



హనుమకొండ జిల్లా లోని ఆత్మకూరు మండల కేంద్రంలోని రాజా కుంట రాయకుంట చెరువు చూద్దామన్న నీటి జాడలేదు.ఆత్మకూరు రాయకుంట చెరువు మత్తడీ, కట్టా మరమ్మతు చేయాలని రైతులు ఆశిస్తున్నారుమత్తడి నిర్మించి చెరువు కట్ట నిర్మాణం పెంచినచో ఆత్మకూరులో వాడేసిన డ్రైనేజ్ వాటర్ తో సునాయాసంగా చెరువు నిండుతుందని స్థానికులు తెలుపుతున్నారుహనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి మత్తడిని పునర్నిర్మించి చెరువు నిండుగా నీరు ఉండేలా కట్ట నిర్మాణం చేయాలని ఆశిస్తున్నారురైతు బిడ్డ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని చెరువుకు మత్తడి నిర్మించి చెరువు నిండుగా సాగునీరు ఉండే లాగున కట్ట నిర్మించాలని స్థానికులు ఎదురుచూస్తున్నారు.చెరువులో నీరు లేనిచో 200 ఎకరాలు వరి పొలాలు ఎడారి గా మారుతున్నాయని బోరుణ విలపిస్తున్నారు.ఈ చెరువులో మత్స్యకారులు మావులు పెట్టుచూ చాపలు పట్టేవారు చరిత్ర గురించి మాట్లాడుతున్నారురజక సోదర సోదరీలు చాకిరేవు కుండలు పాతుకొని ప్రతినిత్యం బట్టలు ఉతికేవారు గుర్తు చేసుకుంటున్నారురాయకుండా చెరువు వలన ఆత్మకూరు గ్రామ ప్రజలకు తమ దైనందిన జీవితంలో నిత్యం జీవాధారగా ఉన్నది ఇక ముందు కూడా అధికారుల చొరవతో రాయకుండా చేరువే ఆత్మకూరు గ్రామ ప్రజలకు జీవనాధారం గా ఉంటుందని ఆశిస్తున్నారు.గత 15 సంవత్సరాల వరదాక బొడ్డెమ్మలు బతుకమ్మలు వినాయకులు నిమజ్జనానికి పెట్టింది పేరు ఈ రాయకుంట చెరువు అని వాస్తవాలను గుర్తు చేసుకుంటున్నారు.గ్రామాభివృద్ధికి మూలాధారం అయిన చెరువులు ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. మత్తడి చెక్కిపోయి చెరువు కట్టలు బలహీనమవడం వల్ల నీటి నిల్వ గణనీయంగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకున్న కొందరు చెరువు ప్రాంతాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని మహిళా మణులు వాపోతున్నారు.చెరువులో నీరు నిలవకపోవడమే కాకుండా, చెరువు పరిధి ప్రైవేట్ ఆస్తుల్లా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొందరు నిర్మాణాలు వేసే ప్రయత్నంలో ఉన్నారు. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించగలదని మేధావులు తెలుపుతున్నారుకట్టల మరమ్మతులు మత్తడి పునరుద్ధరణ తక్షణమే చేపట్టినట్లయితే, చెరువు పూర్వ వైభవం పునరుద్ధరించబడుతుంది. అలాగే, చెరువు కబ్జాలకు తావు ఉండదని, ఎఫ్ టి ఎల్ పరిధినీ కాపాడాలని స్థానికులు తెలుపుతున్నారుమత్తడి మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని ఆశిస్తున్నారుచెరువు ఎఫ్ టి ఎల్ పరిధిని స్పష్టంగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారుపాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకుని చెరువును రక్షించాలి అని ఆశిస్తున్నాము అంటున్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం ఎస్పి అశోక్ కుమార్




జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య , పలు హత్యయత్నంలు , దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది.సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

## బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక దుర్గమ్మ దేవస్థానం వద్ద బచ్చన్నపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగేసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, జిల్ల ఉపాధ్యక్షులు గణేష్, సినయర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, బేజాడి సిద్ధులు, మండల నాయకులు తిరుపతి, రాము,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో ఉన్న వారికి వెలుగు నేత్రదానం ద్వారా సాధ్యం.

– జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలో గత దశాబ్దంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామస్థాయిలో నిత్యం ప్రచార బాటలో నడుస్తూ ప్రజలలో దాన ధర్మాల పట్ల మానవీయ చైతన్యం కలిగించడం ఈ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తోంది.ఈ కృషి ఫలితంగానే ఇటీవల ఓదెల మండలంలోని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. ముఖ్యంగా అబిడిపల్లె గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో గ్రామ ప్రజలంతా ఏకగ్రీవంగా మరణానంతరం నేత్రదానం తప్పనిసరిగా చేస్తాము అని తీర్మానం చేసి, దాని అట్టిప్రతిని జిల్లా కలెక్టర్కి సమర్పించడం విశేషం. ఇది సమాజంలో ఒక కొత్త దిశను చూపే సంకల్పంగా నిలిచింది. ఈ అరుదైన తీర్మానాన్ని, అలాగే సదాశయ ఫౌండేషన్ నిరంతర కృషిని గుర్తించి అంతర్జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక మీడియా సంస్థ బీబీసీ బృందం ఇటీవల ఓదెల మండలంలోని అబిడిపల్లె మరియు పరిసర గ్రామాలకు ప్రత్యేకంగా విచ్చేసింది. బిబిసి ప్రతినిధి ప్రవీణ్ ఆధ్వర్యంలో వచ్చిన బృందం నేత్రదాతల కుటుంబ సభ్యులతో, గ్రామ సర్పంచ్లతో, అలాగే సదాశయ ఫౌండేషన్ ముఖ్యులతో ముఖాముఖీగా మాట్లాడి వాయిస్ రికార్డు చేసి ప్రత్యేక కథనాన్ని రూపొందించింది. ఈ కథనం ద్వారా అవయవ దానం, నేత్ర దానం యొక్క ప్రాముఖ్యతను విశాల సమాజానికి చేరువ చేస్తూ అమూల్యమైన అవగాహన కలిగించే ప్రయత్నం జరిగింది. సమాజ మేలుకోసం చేస్తున్న ఈ స్ఫూర్తిదాయక కృషికి బిబిసి బృందానికి మా సదాశయ ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి అలాగే ఓదెల టీం సభ్యులు, సర్పంచ్లు, గ్రామ నాయకులు హాజరై సానుకూల స్పందనను తెలియజేశారు. నేత్ర దానం ద్వారా చీకట్లో ఉన్న వారికి వెలుగు ఇవ్వగలమన్న నమ్మకంతో ఇలాంటి దాతృత్వం ప్రతి కుటుంబంలో విస్తరించాలని, సమాజం మొత్తం చైతన్యవంతం కావాలని సదాశయ ఫౌండేషన్ ఆకాంక్షిస్తోంది.





# అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీ నీ పరామర్శించిన కొప్పుల

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ ధర్మారం మండలం ఎర్రగుంటపల్లె మాజీ ఉప సర్పంచ్ దేవి మల్లేష్ గారి అత్తమ్మ లక్ష్మీ గారు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు, పి ఎ సి ఎస్ ఛైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి గారు, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు గారు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు